క్లుప్తంగా

నేడు ఓట్ ఫ్రం హోం పోలింగ్

ప్రొద్దుటూరు : ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు తొలి మారు అధికారులు ఓట్ ఫ్రం హోం విధానాన్ని అమలు చేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రొద్దుటూరు నియోజకవర్గ పరిధిలోని 114 మందికి ఓటు హక్కు కల్పించారు. 85 ఏళ్ల వయసు పైబడిన వారు, అనారోగ్యంతో మంచంలో ఉన్న వారు, కదలలేని స్థితిలో ఉన్న దివ్యాంగులకు ఈ ప్రకారం ఓట్ ఫ్రం హోం హక్కు కల్పించారు. ఈఆర్ఓ కౌసర్‌బాను ఇందుకోసం 16 ప్రత్యేక టీంలను ఏర్పాటు చేశారు. ఎన్నికల అధికారులు వారి ఇళ్ల వద్దకు వెళ్లి వారితో ఓట్లు వేయించుకోనున్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

ప్రొద్దుటూరు : గ్యాస్ సిలిండర్ గుర్తుపై ఓట్లు వేసి జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీని గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి ఈఎల్‌వీ సురేష్‌బాబు కోరారు. ఆయన ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. తనను గెలిపిస్తే ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

జమ్మలమడుగు : జమ్మలమడుగు నియోజకవర్గ పరిధిలో ఉన్న పీఓ, ఏపీఓలు, మైక్రో అబ్జర్వర్‌లకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహించారు. ఆదివారం పట్టణంలోని బాలుర జూనియర్ కాలేజీ ప్రాంగణంలో ఉద్యోగులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా మొదటి రోజు 1637 మంది ఓటు హక్కు వినియోగించుకోవాల్సి ఉంది. సాయంత్రం 4 గంటల సమయానికి 1432 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ మొదటి రోజు పీఓ, ఏపీఓలతోపాటు, మైక్రో అబ్జర్వర్లు పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వినియోగించుకున్నారని పేర్కొన్నారు.

2,204 పోస్టల్ ఓట్లు నమోదు

ప్రొద్దుటూరు : స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లలో 2,204 మంది ఉద్యోగులు తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకున్నారు. మొత్తం 2,368 పోస్టల్ బ్యాలెట్లు ఉండగా 93.07 శాతం మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈఆర్ఓ కౌసర్ బాను, డీఎస్పీ మురళీధర్, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, తహసీల్దార్ విద్యాసాగర్ ఎన్నికల ఏర్పాట్లను పర్యవేక్షించారు.

నేడు : ఎన్నికల విధులకు సంబంధం లేకుండా అత్యవసర విభాగాలకు సంబంధించిన ఉద్యోగులు 754 మంది సోమవారం పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోనున్నారు.

ఉన్న ఊర్లోనే సచివాలయం కొలువు దీరింది. ఆర్బీకేలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటయ్యాయి. ప్రజా సమస్యలకు పరిష్కారం దొరికింది. విద్యాలయాలకు నూతన కళ వచ్చింది. ఇంటి చెంతనే వైద్యం అందుతోంది. తాగునీటి సమస్య తీరింది. అందమైన రోడ్లు.. డ్రైనేజీ నిర్మాణానికి నోచుకుంది. వెరసి ప్రగతి పథంలో పయనిస్తోంది. సంక్షేమం వెల్లివిరిసింది. ప్రజలు సంతోషంగా జీవిస్తున్నారు.



కొండాపురం..
జలహారం

- రూ.కోట్లతో అభివృద్ధి పనులు
- ప్రతి గ్రామానికి నూతన హంగులు
- ప్రజలకు స్థానికంగానే అన్ని సౌకర్యాలు

కొండాపురం : కొండాపురం మండలం జిల్లా సరిహద్దు ప్రాంతం. కావున ఏళ్ల తరబడి అభివృద్ధికి దూరంగా ఉండేది. అయితే ప్రస్తుతం ప్రగతిలో దూసుకెళ్తోంది. మండలంలో మొత్తం 24 గ్రామ పంచాయతీలు, 33 గ్రామాలు ఉన్నాయి. వైఎస్సార్‌సీపీ పాలనలో ప్రతి ఊరి రూపురేఖలు మారాయి. ముఖ్యంగా ఈ మండలం జిల్లాకు వరప్రదాయినిగా మారింది. అనేక ప్రాంతాలకు సాగునీరు అందిస్తోంది. గండికోట, కొండాపురం మధ్య పెన్నా నదిపై గండికోట ప్రాజెక్ట్‌ను నిర్మించారు. దీనికి గాలేరు నగరి సుజల స్రవంతి ప్రాజెక్ట్ కాలువ నుంచి నీరు అందుతుంది. గండికోట ప్రాజెక్ట్‌తో జిల్లాలో వ్యవసాయ రంగం పరుగులు పెట్టింది.

గండికోట జలాశయం

జలయజ్ఞం పేరుతో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి గండికోట ప్రాజెక్ట్‌ను రూ.250 కోట్ల అంచనా వ్యయంతో 2024 అక్టోబర్ 22న శంకుస్థాపన చేశారు. 2009 నాటికి నిర్మాణ పనులు 85 శాతం పూర్తి చేశారు. ఆయన అకాల మరణం తర్వాత నిర్లక్ష్యం చేశారు. 2012లో అప్పటి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి అరకొరగా ప్రాజెక్టులో కృష్ణాజలాలు నింపారు. తర్వాత ఏర్పడిన టీడీపీ ప్రభుత్వంలో 12 టీఎంసీలు నిల్వ చేసి విస్మరించారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రాగానే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రాజెక్ట్‌పై ప్రత్యేక దృష్టి సారించారు. 2019లో గండికోట జలాశయంలో 13.6 టీఎంసీలు నిల్వ చేశారు. 2020లో డిసెంబర్ 22న కృష్ణా జలాలు వరదనీటితో 26.85 టీఎంసీల నీటి సామర్థ్యం పూర్తిగా నింపారు. 2023 జూన్ వరకు పూర్తిగా నీటి సామర్థ్యం ఉండేలా చూశారు. జిల్లాలో ఈ ప్రాజెక్టు ద్వారా చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, వామికొండ, సర్వరాయ సాగర్, పైడిపాళెం, మైలవరం జలాశయాల్లో పూర్తి సామర్థ్యం మేరకు నీటిని నింపారు. దీంతో జిల్లాలో మూడేళ్ల లక్షలాది ఎకరాల్లో రైతులు పంటలు సాగు చేశారు. జిల్లాలో తాగునీటికి అధిక ప్రాధాన్యత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కల్పించింది.


కొండాపురంలోని సచివాలయం, ఆర్‌బీకే, విలేజ్ హెల్త్ క్లినిక్‌ల సముదాయం

గ్రామ స్వరాజ్యం

గ్రామ స్వరాజ్యం దిశగా ప్రభుత్వం అడుగులు వేసింది. ఇందుకోసం గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేసింది. గతంలో ఏ చిన్న పని, కుల, ఆదాయ, వివిధ రకాల ధ్రువీకరణ పత్రాల కోసం మండల కేంద్రానికి వెళ్లాల్సి వచ్చేది. అక్కడ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగాల్సి ఉండేది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రతి రెండు వేల కుటుంబాలకు ఒక సచివాలయం ఏర్పాటు చేసింది. దీంతో స్థానికులు మండల కేంద్రానికి వెళ్లకుండానే అన్ని రకాల సేవలు పొందుతున్నారు. మండల వ్యాప్తంగా 18 గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేశారు. ఆయా కేంద్రాల ద్వారా ఇంటి వద్దకే వలంటీర్ల ద్వారా ఎన్నో సేవలు అందుతున్నాయి. ఒక్కో సచివాలయ భవనాన్ని రూ.40 లక్షలతో నిర్మించారు. ఆయా సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో వలంటీర్ల ద్వారా ప్రజలకు ప్రభుత్వం నుంచి వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరింది. ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్లు, భూ సమస్యలతోపాటు ఇతర సమస్యలను సచివాలయాల్లో పరిష్కరించుకునేలా అన్ని శాఖలకు సంబంధించిన అధికారులను నియమించారు. ఒక్కో పాలవెల్లువ కేంద్ర నిర్మాణానికి రూ.16 లక్షల నిధులు కేటాయించారు.

ఆర్‌బీకేల ద్వారా రైతులకు లబ్ధి

రైతులకు దుక్కి దున్నడం దగ్గర నుంచి నారు పోసి సాగు చేసి పంట కోసేంత వరకు విత్తనాలు, ఎరువులు, పురుగుల నివారణ మందులు అందించేందుకు సలహాలు, సూచనలు ఇచ్చేందుకు ప్రభుత్వం ఆర్‌బీకేలను ఏర్పాటు చేసింది. మండలంలోని 24 గ్రామ పంచాయతీలకు 18 రైతు భరోసా కేంద్రాలు(ఆర్‌బీకేలు) ఏర్పాటు చేశారు. రైతులకు అన్ని విధాలా అందుబాటులో ఉండే విధంగా ప్రతి సచివాలయానికి అనుసంధానంగా రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటయ్యాయి. ఒక్కో ఆర్‌బీకే భవనాన్ని రూ.21.80 లక్షలతో నిర్మించారు. గతంలో విత్తనకాయలు, ఎరువులు కావాలంటే మండల కేంద్రంలో వ్యవసాయ కార్యాలయం వద్ద క్యూలైన్‌లో నిలుచొని ఎన్నో వ్యయ ప్రయాసాలకు లోనై ఇబ్బందులు పడే వారిమని రైతులు తెలిపారు. ప్రస్తుతం స్వగ్రామంలోనే లభిస్తుండటంతో ఈ సమస్యలు తీరాయని వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజారోగ్యానికి ప్రాధాన్యత

ప్రభుత్వం ప్రజారోగ్యానికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చింది. గతంలో చిన్న జబ్బు చేసినా మండల కేంద్రంలోని ఆసుపత్రికి వెళ్లాల్సి వచ్చేది. ఈ సమస్యను గుర్తించిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం గ్రామాల్లోనే విలేజ్ హెల్త్‌క్లినిక్‌లు ఏర్పాటు చేసింది. మండలంలో 16 వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేశారు. ఒక్కో హెల్త్ క్లినిక్ భవనాన్ని రూ.21.80 లక్షలతో నిర్మించారు. వాటిలో వైద్య సిబ్బందిని నియమించి వైద్యసేవలు అందిస్తున్నారు.

రోడ్లు.. ప్రగతికి మెట్లు

గ్రామాల్లో ఎన్నో ఏళ్ల నుంచి సరైన రోడ్లు లేక ప్రజలు ఇబ్బంది పడేవారు. మండల కేంద్రానికి వెళ్లాలంటే చుట్టుపక్కల గ్రామాల ప్రజలు చుట్టూ తిరిగి రావాల్సి వచ్చేది. ఈ ప్రభుత్వం పీఆర్‌డీ నిధులు రూ.1.45 కోట్లతో 4.8 కిలోమీటర్ల మేర బురుజుపల్లె నుంచి ఏటూరు జాతీయ రహదారి వరకు రోడ్డు నిర్మించారు. వంగనూరు నుంచి టి. కోడూరు వరకు పీఆర్‌యూ నిధులు రూ.1.50 కోట్లతో 2.5 కిలోమీటర్ల మేర రోడ్డు వేశారు. దీంతో నేరుగా మండల కేంద్రానికి వెళ్తుండటంతో.. దూరం తగ్గిందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ

మన బడి నాడు–నేడు కార్యక్రమం కింద మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ పట్టింది. అరకొర వసతులతో కొట్టుమిట్టాడుతున్న ప్రభుత్వ పాఠశాలలు సర్వాంగ సుందరంగా మారాయి. కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా ఉన్నాయి. మండలంలో మొదటి దశలో 16, రెండో దశలో 23 పాఠశాలలకు ప్రభుత్వం రూ.12.55 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఆ నిధులతో ఆ పాఠశాలల భవనాలను ఆధునీకరించి మౌలిక వసతులు కల్పించారు. అలాగే విద్యార్థులు చదువుకునేందుకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి విద్యా వ్యవస్థలో నూతన విప్లవం తీసుకొచ్చింది. అమ్మ ఒడి, జగనన్న విద్యాకానుక, జగనన్న గోరుముద్ద, విద్యా సామగ్రి తదితరాలు అందించడంతో విద్యార్థుల సంఖ్య పెరిగింది. పరీక్షా ఫలితాలు మెరుగుపడ్డాయి.


ఎర్రగుడి గ్రామ రైతు భరోసా కేంద్రం


కొండాపురం వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్


కె.సుగుమంచిపల్లె గ్రామ సచివాలయం


సర్వాంగ సుందరంగా లావనూరు పాఠశాల


వంగనూరు- టి.కోడూరు నూతన రోడ్డు

ఇంటింటికీ జగనన్న సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు : జగనన్న ప్రభుత్వం ఇంటింటికీ సంక్షేమ పథకాలను అందించిందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని చౌటపల్లె గ్రామంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి, రాచమల్లు కిరణ్‌కుమార్‌రెడ్డి ఆదివారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగిన ఎమ్మెల్యే.. జగనన్న సుపరిపాలన గురించి వివరించారు. అవినీతికి తావు లేకుండా, ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లకుండానే ప్రభుత్వం మన ఇంటికి సంక్షేమ పథకాలను అందించిందని తెలిపారు. పేద, బడుగు, బలహీన వర్గాల వారికి ఎంతో మేలు చేకూరిందని చెప్పారు. సమాజంలోని డ్రైవర్లు, రజకులు, రైతులు, నేతన్నలు, నాయీబ్రాహ్మణులు ఇలా అన్ని వర్గాల వారికి లబ్ధి చేకూరిందని తెలిపారు. మరో మారు ఇలాంటి ప్రభుత్వం వస్తే మన జీవితాలు బాగుపడుతాయని తెలిపారు. ప్రచారంలో సర్పంచ్ మార్తల సునీత చంద్ర ఓబుళరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి విజయభాస్కర్‌రెడ్డి, మార్తల చిన్న ఓబుళరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మార్తల ఓబుళరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, అవినాష్‌రెడ్డి, డిక్కు రమణ, బార్నా, మేకల దేవదాసు, పుష్పరాజు, దేవిరెడ్డి లక్ష్మిరెడ్డి, బాబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఖాదర్‌బాద్‌లో రోడ్ షో

ప్రొద్దుటూరు మండల పరిధి కొత్తపల్లె గ్రామ పంచాయతీలోని ఖాదర్‌బాద్‌లో వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ పాలనలో నాడు–నేడు పథకం ద్వారా ప్రభుత్వ ఆసుపత్రులు, పాఠశాలల రూపురేఖలు మారిపోయాయని తెలిపారు. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.25 లక్షల వరకు పెంచినట్లు చెప్పారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట మేరకు వృద్ధులకు రూ.3 వేలు పింఛన్ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 99 శాతం హామీలు అమలు చేశారని తెలిపారు. కావున ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఏపీపీఎస్సీ బోర్డు మాజీ సభ్యుడు నిమ్మకాయల సుధాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గురుస్వామి, వైఎస్సార్‌సీపీ నాయకులు మణి, రమణారెడ్డి, ఎంపీటీసీ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేయండి

ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాదరెడ్డి, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను గెలిపించాలని రాచమల్లు కిరణ్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ శేఖర్ యాదవ్, మాజీ సర్పంచ్ రమణయ్యతో కలసి ఆయన ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు గోటూరు బాలగుర్రమ్మ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.


ప్రొద్దుటూరు : రోడ్‌షో నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ఎమ్మెల్యే సతీమణి ప్రచారం

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి సతీమణి, 26వ వార్డు కౌన్సిలర్ రాచమల్లు రమాదేవి తన సొంత వార్డులో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి రాచమల్లు శివప్రసాదరెడ్డిని ఎమ్మెల్యేగా, వైఎస్ అవినాష్‌రెడ్డిని ఎంపీగా గెలిపించాలని కోరారు. వార్డు ప్రజలందరికీ తాము నిత్యం అందుబాటులో ఉంటూ సేవ చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జి పాలగిరి ఖాజా, వైఎస్సార్‌సీపీ నాయకులు శౌరెడ్డి, వసుంధర, పవన్, సుబ్బయ్య, సుబ్బమ్మ, ధనుష్, రామయ్య పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలి

రాజుపాళెం : సార్వత్రిక ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని ఆ పార్టీ నాయకులు కోరారు. మండలంలోని పర్లపాడు గ్రామంలో ఇంటింటికీ కరపత్రాలను పంచుతూ వారు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కసిరెడ్డి మధుసూన్‌రెడ్డి, వెల్లాల దేవస్థానాల చైర్మన్ బుక్క సముద్రం జగదీశ్వరరెడ్డి, గుణాల వెంకటపతిరెడ్డి, కసిరెడ్డి రమణారెడ్డి, మురళీధర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, సర్వేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ప్రొద్దుటూరు : వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతున్న రాచమల్లు రమాదేవి

కూటమి కుట్రలను తిప్పికొట్టండి

- జమ్మలమడుగు ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి

ఎర్రగుంట్ల : బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి కుట్రలను తిప్పి కొట్టాలని జమ్మలమడుగు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి అన్నారు. చిలంకూరు గ్రామంలో ఆయన ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ వైఎస్సార్‌సీపీని గెలిపించాలని, ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ప్రజా ప్రభుత్వాన్ని నెలకొల్పుదామని తెలిపారు. సంక్షేమ పథకాల ద్వారా నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికి రూ.3 లక్షల వరకు లబ్ధి చేకూరినట్లు తెలిపారు. గతంలో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు 600 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ, వలంటీర్ వ్యవస్థ ద్వారా ఇంటి ముంగిటకే ప్రభుత్వ సేవలు అందించారన్నారు. అర్హతే ప్రామాణికంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీదేవి, జెడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య, గృహ నిర్మాణ శాఖ డైరెక్టర్ డేవిడ్, ఎంపీటీసీ కొండయ్య, మాజీ సర్పంచ్ శరత్‌కుమార్, పార్టీ కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, నాయకులు మోహన్‌రెడ్డి, దేవానందరెడ్డి, రఘునందన్‌రెడ్డి, రామక్రిష్ణ, రామాంజనేయరెడ్డి, కొండారెడ్డి తదిరులు పాల్గొన్నారు.

99 శాతం హామీలు అమలు చేశారు

కొండాపురం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 99 శాతం హామీలు అమలు చేశారని ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పేర్కొన్నారు. మండల పరిధి దత్తాపురం పునరావాస కేంద్రంలోని సీ బ్లాక్ బుక్కపట్నం కాలనీలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు పాలన, సీఎం వైఎస్ జగన్ పాలన మధ్య వ్యత్యాసం చూసి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు చింత రాజారెడ్డి, రాష్ట్ర కనీస వేతనాల సలహా కమిటీ చైర్మన్ ఒంటెద్దు రఘునాథరెడ్డి, స్థానిక నాయకులు అశోక్‌రెడ్డి, శ్రీను, కిట్టయ్య, వాసుదేవారెడ్డి, యల్లాల శేఖర్‌రెడ్డి, అల్లం సత్యం తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సతీమణి ప్రచారం

ఎర్రగుంట్ల : ఎర్రగుంట్ల పట్టణం 5వ వార్డులోని మహేశ్వరనగర్ కాలనీలో ఎమ్మెల్యే డాక్టరు ఎం.సుధీర్‌రెడ్డి సతీమణి క్రాంతిప్రియారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తుంగ వెంకట్రామిరెడ్డితోపాటు ఆ వార్డు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ఎర్రగుంట్ల : ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి


ఎర్రగుంట్ల : ఇంటింటి ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సతీమణి క్రాంతిప్రియారెడ్డి

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి

ముద్దనూరు : మండలంలోని కొలవలి గ్రామంలో మాజీ ఎంపీపీ మునిరాజారెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా సుధీర్‌రెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు వరకుమార్, సతీష్, రామకృష్ణ, ఓబులేసు, వెంకటస్వామి, నాగభూషణ్, నారాయణరెడ్డి, రవి, రమణ, గాలం సోదరులు, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి

జమ్మలమడుగు రూరల్ : మైలవరం మండలంలోని గొల్లపల్లి గ్రామంలో ఎంపీపీ చేరెడ్డి సావిత్రి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధీరజ్‌రెడ్డి, రామాంజనేయరెడ్డి, చేరెడ్డి చెన్నకేశవరెడ్డి, డి.మహేశ్వర్‌రెడ్డి, విష్ణు, శివగుర్విరెడ్డి, రామాంజనేయ యాదవ్, శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ముద్దనూరు : కరపత్రాలు పంపిణీ చేస్తున్న మాజీ ఎంపీపీ మునిరాజారెడ్డి



ప్రొద్దుటూరు : ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరుతున్న రాచమల్లు కిరణ్‌కుమార్‌రెడ్డి, రాజుపాళెం : కరపత్రాలు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



మైలవరం మండలం గొల్లపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కొండాపురం : ఓట్లు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్

క్లుప్తంగా

ఓటు ప్రజాస్వామ్యానికి పునాది

ఖాజీపేట : ఓటు ప్రజాస్వామ్యానికి పునాది అని సీఐ రామాంజులు అన్నారు. ఖాజీపేట మండలంలో సమస్యాత్మక గ్రామాలైన దుంపలగట్టు, తుడులదిన్నె, ఏటూరు, మిడుతూరు, కొమ్ములూరు, త్రిపువరం గ్రామాల్లో కేంద్ర బాలగాలతో కవాతు నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ప్రశాంత ఎన్నికలకు అందరూ సహకరించాలని కోరారు. ఘర్షణలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

సీబీఐటీలో ఘనంగా ఫేర్‌వెల్ డే

చాపాడు : స్థానిక చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో ఆదివారం ఎంబీఏ ఫైనలియర్ విద్యార్థులు ఫేర్‌వెల్ డే వేడుకలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ జయచంద్రారెడ్డి మాట్లాడుతూ చదువు ముగించుకున్న విద్యార్థులందరూ జీవితంలో మంచి స్థాయిలో స్థిరపడాలని ఆకాంక్షించారు. కష్ట సమయాల్లో తోడుగా నిలిచిన తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చాలని, చదువుకున్న కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

ఖాజీపేట : ఖాజీపేటలోని ఎస్ అకాడమీలో చదువుతున్న పేద విద్యార్థులకు డిస్కవరీ మాన్ కైండ్ మెడికల్ కంపెనీ మేనేజర్ కృష్ణ ఉచితంగా బ్యాగుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఖాజీపేట మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు పీవీ సుబ్బారెడ్డి, ప్రముఖ వైద్యులు డాక్టర్ శివకృష్ణ,కేశవరెడ్డి, నాగిరెడ్డి పాల్గొన్నారు.

బి.కోడూరు.. అభివృద్ధి జోరు

- రూ.86 కోట్లతో ఎల్‌ఎస్‌పీ ప్రాజెక్టు ఆధునీకరణ
- రూ.10 కోట్లతో సచివాలయాల సముదాయ భవనాలు
- రూ.14 కోట్లతో రహదారుల నిర్మాణం
- రూ.8 కోట్లతో నాడు–నేడు ద్వారా పాఠశాలల అభివృద్ధి



ఐత్రంపేట రైతుభరోసా కేంద్రం, విలేజ్ హెల్త్‌క్లినిక్



బి.కోడూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల



ఈ ఏడాది రెండవ సారి చెరువులకు నీటిని విడుదల చేసిన దృశ్యం (ఫైల్‌ఫోటో)



ఆధునీకరణ పనులతో సుందరంగా రూపుదిద్దుకున్న ఎల్‌ఎస్‌పీ ప్రాజెక్టు

బి.కోడూరు : బి.కోడూరు మండలాన్ని కరువు కాటకాలు పీడించాయి. దీంతో రైతులు, కూలీలు ఉపాధి లేక బతుకుదెరువు కోసం కువైట్, దుబాయ్ వంటి దేశాలతో పాటు బెంగుళూరు, హైదరాబాద్, చెన్నై నగరాలకు వలసలు వెళ్లేవారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో తాగు, సాగు నీటికి అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో వలసలను నివారించారు. జిల్లాలో అత్యంత వెనుకబడిన మండలానికి కోట్లాది రూపాయలు మంజూరు చేసి అభివృద్ధిలో పరుగులు పెట్టించారు. విద్య, వైద్య రంగాలను బలోపేతం చేశారు. ఆర్బీకే కేంద్రాలు అన్నదాతకు వరంగా మారాయి. ఇలా అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించడంతో మండలం పురోగతిలో పయనిస్తోంది.

లోయర్ సగిలేరు ప్రాజెక్ట్ ఆధునీకరణ

గేట్లు కొట్టుకుపోయి శిథిలావస్థకు చేరుకున్న లోయర్ సగిలేరు ప్రాజెక్టును ఆధునీకరించేందుకు రూ.86 కోట్లు మంజూరు చేశారు. ప్రాజెక్టు గేట్లు పునఃనిర్మాణంతో పాటు ప్రాజెక్టు కట్ట ఆధునీకరణ, ఎడమ కాలువ వెడల్పుతో పాటు లైనింగ్‌ను ఏర్పాటు చేశారు. గేట్లు మరమ్మతులు చేశారు. దీంతో బ్రహ్మంసాగర్ నుంచి బొక్కినేరు ద్వారా లోయర్ సగిలేరు ప్రాజెక్టుకు నీటిని అందించి ఈ ఏడాది రెండు సార్లు ఆయకట్టు చెరువులను నింపారు. మండలంలో సుమారు 36 చెరువులు నిండుకుండల్లా కళకళలాడుతున్నాయి. దీంతో ఏడాది మండలంలోని రాజుపాలెం, మున్నెల్లి, మాధవరాయునిపల్లె, కొండంపల్లె, పెద్దుళ్లపల్లె, మూలవారిపల్లె, గొడ్డోనికుంట, అమ్మవారిపేట, అయ్యవారిపల్లె, గుంతపల్లె, బి.కోడూరు, ఆనంవారిపల్లె ఆయకట్టు రైతులు రెండు పంటలను పండించుకుంటున్నారు.

ప్రజల వద్దకే పాలన

మండలంలోని పది పంచాయతీల పరిధిలో సుమారు రూ.5 కోట్ల నిధులతో గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేయడంతో ప్రజల వద్దకే పాలన అందుతుంది. చిన్న చిన్న పనులకు మండల కేంద్రాలకు వెళ్లకుండా సచివాలయాలకు వెళ్లి సమస్యలను పరిష్కరించుకుంటున్నారు.

అందరికీ ఆరోగ్యం

మండలంలో రూ.2.50 కోట్లతో విలేజ్ హెల్త్‌క్లినిక్‌లు ఏర్పాటు చేశారు. మండలంలోని పది పంచాయతీల పరిధిలో హెల్త్‌క్లినిక్‌లను ఏర్పాటు చేయడంతో పాటు ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని అమలుతో ప్రజలకు ఇంటి వద్దకే మెరుగైన వైద్యం అందుతుండటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఆర్బీకే కేంద్రాల సేవలు భేష్

మండలంలోని పది పంచాయతీల్లో సుమారు రూ.2.50 కోట్లతో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు ఒక అగ్రికల్చర్ అసిస్టెంట్‌ను నియమించారు. రైతులకు అందుబాటులో ఉంటూ సలహాలు, సూచనలు అందిస్తూ వ్యవసాయానికి సంబంధించిన విత్తనాలు, ఎరువులు అందుతుండటంతో అన్నదాతల్లో ఆనందం వ్యక్తమవుతుంది. 2022లో పంట నష్టపరిహారం కింద మండలానికి సుమారు రూ.3 కోట్ల నిధులు మంజూరు కావడంతో రైతులు వ్యవసాయంలో నష్టపోకుండా లాభాలబాట పట్టారు.

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

మండలంలో 39 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా నాడు–నేడు ద్వారా మొదటి, రెండు విడతల్లో 32 పాఠశాలలకు రూ.8 కోట్లతో అభివృద్ధి చేసి కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను మౌలిక వసతులతో తీర్చిదిద్దారు. దీంతో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది.

రూ.14 కోట్లతో రహదారుల నిర్మాణం

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో మండలంలోని మేకవారిపల్లె సీసీ రోడ్డు నుంచి పందివీడుకు, బద్వేలు–మేకవారిపల్లె బీటీ రోడ్డు సిద్దుగారిపల్లెకు, అలాగే బద్వేలు–మేకవారిపల్లె బీటీ రోడ్డు కుమ్మరోనిపల్లె, గంగిరెడ్డిపల్లె గ్రామాలకు రూ.4 కోట్లతో లింక్ రోడ్డు, బద్వేలు–పోరుమామిళ్ల మెయిన్ రోడ్డు నుంచి తిప్పరాజుపల్లెకు రూ.4 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణంతో పాటు గ్రామాల్లో రూ.6 కోట్లతో అంతర్ రోడ్లను నిర్మించారు.

లో ఓల్టేజీ విద్యుత్ సమస్య పరిష్కారం

బి.కోడూరు మండలంలో మున్నెల్లి, గుంతపల్లె, టమటంవారిపల్లె, తువ్వపల్లె, రాజుపాలెం, గోవిందాయపల్లె గ్రామాలు లో ఓల్టేజీ సమస్యతో పాటు చిన్న గాలి వీచినా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడి తీవ్ర ఇబ్బందులు పడేవారు. దీనిని దృష్టిలో మున్నెల్లి గ్రామ సమీపాన 2023లో రూ.2 కోట్లతో నూతన 33/11 కె.వి. విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయడంతో పాటు విద్యుత్ లైన్లను పునరుద్ధరించారు. దీంతో ఆయా గ్రామాల లో ఓల్టేజీ సమస్య పరిష్కారమైంది.

ప్రశాంతంగా ముగిసిన పోస్టల్ బ్యాలెట్

బద్వేలు అర్బన్ : ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు, అందుకు సహకరించే ఇతర ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో ఏడు బూత్‌లు ఏర్పాటు చేశారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఓటింగ్ ప్రక్రియ కొనసాగింది. నియోజకవర్గ వ్యాప్తంగా 2,247 మంది ఓటర్లు ఉండగా 1,695 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం కొద్ది సేపు మందకొడిగా సాగినప్పటికీ ఆ తర్వాత ఓటింగ్ ప్రక్రియ ఊపందుకుంది. నియోజకవర్గ ఎన్నికల అధికారి ఆకుల వెంకటరమణ ఓటింగ్ సరళిని పర్యవేక్షించారు. 75.43 శాతం ఓటింగ్ నమోదైనట్లు ఆయన తెలిపారు. అలాగే ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అర్బన్ సీఐ యుగంధర్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

మైదుకూరు : మైదుకూరు నియోజకవర్గానికి సంబంధించి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ తొలిరోజు ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. నియోజకవర్గంలో పీఓ, ఏపీఓ, ఓపీఓ, ఎంఓలకు సంబంధించి 1,335 పోస్టల్ బ్యాలెట్‌ల కోసం స్థానిక జెడ్పీ బాలుర హైస్కూల్‌లో అధికారులు పోలింగ్ నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన పోలింగ్‌లో 1,320 ఓట్లు నమోదయ్యాయి. పోలింగ్‌ను రిటర్నింగ్ అధికారి చంద్రమోహన్ పరిశీలించారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి పోలింగ్ జరుగుతున్న జిల్లా పరిషత్ హైస్కూల్ వద్దకు వచ్చి పోలింగ్ సరళి పరిశీలించారు. పోలీసు బందోబస్తు మధ్య పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. కాగా సోమవారం పోలింగ్ సిబ్బంది, కార్యాలయాల సిబ్బంది ఇతరులకు పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ నిర్వహించనున్నారు.



బారులు తీరిన పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు

వైఎస్సార్‌సీపీలో చేరికల జోరు



టీడీపీ నుంచి చేరిన వారితో వైఎస్సార్‌సీపీ నాయకులు

మైదుకూరు : మండలంలోని పోతిరెడ్డిపల్లెలో ఆదివారం టీడీపీ నుంచి 70 కుటుంబాల వారు వైఎస్సార్‌సీపీలో చేరారు. ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ నాయకుడు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, వక్ఫ్‌బోర్డు జిల్లా చైర్మన్ మదీనా దస్తగిరి, వనిపెంట సర్పంచ్ గౌస్ లాజమ్ ఆధ్వర్యంలో చాగం రెడ్డి కుటుంబీకులతో పాటు మరికొందరు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. చాగంరెడ్డి వీరారెడ్డి, చాగంరెడ్డి చెన్నారెడ్డి, చాగంరెడ్డి సుబ్బారెడ్డి, చాగంరెడ్డి వీరనారాయణరెడ్డి, చాగంరెడడడ సూర్యనారాయణరెడ్డి, చాగంరెడ్డి రవీంద్రారెడ్డి, మూలే వెంకటేశ్వరరెడ్డి, మీగడ శివారెడ్డి 70 కుటుంబాల వారికి వైఎస్సార్‌సీపీ నాయకులు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

గోపవరం : మండలంలోని ఎస్.రామాపురం పంచాయతీ కొత్తరేకలకుంటకు చెందిన పలు కుటుంబాల వారు సర్పంచ్ రాధాకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే డాక్టర్ సుధ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పొత్తపి శంకరయ్య, పొత్తపి శివయ్య, పొత్తపి సుధాకర్, పి.పెంచలయ్య, సి.చిన్నయ్యలతో పాటు పలువురు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరిందని, తాము కూడా పార్టీలో చేరి వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తామని తెలిపారు.

అంతిమ విజయం వైఎస్సార్‌సీపీదే

ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి,
ఎమ్మెల్యే డాక్టర్ సుధ



బి.కోడూరు : ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ, ఆదిత్యరెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న దృశ్యం



బి.కోడూరు: విజయసంకల్పంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న విశ్వనాథరెడ్డి



రెడ్డికొట్టాల గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ యువ నాయకులు ఆదిత్యరెడ్డి



ఆర్యవైశ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ గోవిందరెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే డాక్టర్ సుధ

బి.కోడూరు : ఈ నెల 13న జరగబోయే ఎన్నికల మహా కురుక్షేత్రంలో వైఎస్సార్‌సీపీకి విజయాన్ని అందించాలని ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధలు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం మండలంలోని అంకనగొడుగునూరు గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కత్తెరపల్లె నారాయణరెడ్డి ఆధ్వర్యంలో అంకనగొడుగునూరు ఎస్సీకాలనీ నుంచి అంకనగొడుగునూరు ఓసీకాలనీలోని దర్గా వరకు నిర్వహించిన రోడ్‌షోలో ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ, వైఎస్సార్‌సీపీ యువ నాయకులు దేవసాని ఆదిత్యరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధ, ఎంపీ అభ్యర్థి వైఎస్‌అవినాష్‌రెడ్డిలకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు ఓ.ప్రభాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మీనరసారెడ్డి, మాజీ వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ యోగానందరెడ్డి, సర్పంచ్‌లు మునిరెడ్డి, జయరామిరెడ్డి, రామసుబ్బారెడ్డి, పీరయ్య, ఆదిలక్షుమ్మ, మాజీ సర్పంచ్‌లు శేషారెడ్డి పాల్గొన్నారు.

జగనన్నను మరోసారి సీఎం చేద్దాం

జగనన్నను మరోసారి సీఎం చేద్దామని వైఎస్సార్‌సీపీ యువ నాయకులు ఆదిత్యరెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం మండలంలోని రెడ్డివారిపల్లె, సిరిగిరిపల్లె, సిరిగిరిపల్లె దళితవాడ, గోవిందాయపల్లె గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు రామలక్ష్మిరెడ్డి, మద్దిరెడ్డి, రామసుబ్బారెడ్డి, రామ్, విజయభాస్కర్‌లతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

మోసం చేయడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య

కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలను మోసం చేయడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని వైఎస్సార్‌సీపీ బద్వేలు నియోజకవర్గ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి విమర్శించారు. ఆదివారం మండలంలోని రెడ్డివారిపల్లె, దంతెలపల్లె గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో చంద్రబాబు అబద్దపు హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏమీ చేయలేదని గుర్తుచేశారు. తిరిగి 2024 ఎన్నిలకల్లో మరోసారి ప్రజలను మోసం చేసేందుకు సూపర్‌సిక్స్ పేరుతో వస్తున్నారని, ఆయన మాటలను నమ్మవద్దని సూచించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీసర్వే, భూ టైటిల్‌డింగ్ యాక్ట్‌పై తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని, ఆయన మాటలు నమ్మవద్దని సూచించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు ఎస్.సుబ్బారెడ్డి, రవీంద్ర, నారాయణరెడ్డి, రాజశేఖర్, దుగ్గిరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే రాష్ట్రం అభివృద్ధి

పోరుమామిళ్ల: జగనన్నతో రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, పీఆర్ ఆర్‌డీ రాష్ట్ర సలహాదారు నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం చెన్నారెడ్డిపేట, బొప్పాపురం, హరిజనవాడలో ప్రచారం చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు సీఎం బాషా, రాజశేఖర్, సర్పంచులు రఘునాథరెడ్డి, కల్లూరి రమణారెడ్డి, ఎస్సీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాబు, డాక్టర్ మార్కారెడ్డి, డాక్టర్ సుబ్బారెడ్డి, ఎంపీటీసీ ఇస్సాక్, మాజీ ఉపసర్పంచ్ నరసింహులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని గానుగపెంట, వెంకట్రామాపురం పంచాయతీలకు చెందిన నాయకులతో ఆదివారం పీఆర్ ఆర్‌డీ రాష్ట్ర సలహాదారు నాగార్జునరెడ్డి ఎన్నికల ప్రచారంపై సమీక్ష చేశారు. సింగల్‌విండో అధ్యక్షులు వెంగల్‌రెడ్డి, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, సర్పంచ్ వీరభద్రుడు, గురివిరెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమ సారథిని మరోసారి ఆశీర్వదించండి

బద్వేలు అర్బన్ : సంక్షేమ సారథి సీఎం వైఎస్ వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే డాక్టర్ సుధ కోరారు. ఆదివారం మండల పరిధిలోని రాజుపాలెం పంచాయతీలోని రాజుపాలెం, ఎస్సీకాలనీ, అప్పరాజుపేట గ్రామాల్లో, చింతలచెరువు పంచాయతీలోని చింతలచెరువు, బీసీకాలనీ, బోయినపల్లె, అబ్బుసాహెబ్‌పేట గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పథకాలు టీడీపీ నాయకులు, కార్యకర్తలకే పరిమితమయ్యాయని, నేడు జగనన్న ప్రభుత్వంలో అర్హత ఉన్న ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు రామసుబ్బారెడ్డి, పోలిరెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్‌రెడ్డి, జెడ్పీటీసీ చిన్నపోలిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ శశిధర్‌రెడ్డి, మండల కన్వీనర్ మల్లేశ్వర్‌రెడ్డి, ఆయా పంచాయతీల సర్పంచ్‌లు, ఇన్‌చార్జిలు గంగసాని జయసుబ్బారెడ్డి, రమాదేవి, వెంకటసుబ్బారెడ్డి, రమణారెడ్డి, చిదానందంరెడ్డి, వేణుగోపాల్‌యాదవ్, సుబ్బనరసింహ, గోపాల్‌రెడ్డి, జయసుబ్బారెడ్డి, రాజగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

చంద్రబాబు హామీలు నమ్మి మోసపోవద్దు

అధికారం కోసం చంద్రబాబు ఇస్తున్న బూటకపు హామీలు నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని తిరువెంగళాపురం పంచాయతీలోని తిరువెంగళాపురం, పాత తిరువెంగళాపురం ,ఎస్సీకాలనీ, పొట్టిగారిపల్లె, పోలుగారిపల్లె, పాపిరెడ్డిపల్లె గ్రామాల్లో ఆదివారం ప్రజాదీవెన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తూ జగన్‌మోహన్‌రెడ్డి చరిత్ర సృష్టించారని అన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి, మండల కన్వీనర్ మల్లేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ సుబ్బనరసింహ, ఉప సర్పంచ్ కృష్ణారెడ్డి, స్థానిక నాయకులు జగన్‌మోహన్‌రెడ్డి, సుబ్బారెడ్డి, రామకృష్ణారెడ్డి, అంకిరెడ్డి, శ్రీనివాసులరెడ్డి, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల ప్రతిష్టను పెంచిన ముఖ్యమంత్రి

గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ఆర్యవైశ్యుల ప్రతిష్టను పెంచేందుకు కృషి చేశారని ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధలు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక నెల్లూరురోడ్డులోని ఓ ఫంక్షన్‌హాలులో ఆర్యవైశ్యులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో వారు మాట్లాడుతూ ఆర్యవైశ్యులను రాజకీయంగా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని, అందులో భాగంగానే రాష్ట్రంలో కోలగట్లవీరభద్రస్వామి, వెలంపల్లిశ్రీనివాస్, అన్నారాంబాబులు ఎమ్మెల్యేలుగా రాణించారని గుర్తుచేశారు. మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, కుడా చైర్మన్ గురుమోహన్, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు మిట్టాకరుణాకర్, వైవీయూ పాలక మండలి సభ్యులు కొండపల్లిచిన్నసుబ్బారావు, మున్సిపల్ వైస్‌చైర్మన్ ఆర్.వి.సాయికృష్ణ, ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడు కె.వి.సుబ్బారావు, మార్కెట్‌యార్డు డైరెక్టర్ పబ్బతిచంద్రశేఖర్, ఆర్యవైశ్య సంఘం నాయకులు మునగాచలమయ్య, మునగాపద్మనాభయ్య, జొన్నలగడ్డశ్రీధర్ పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వాన్ని ఆదరించండి

కాశినాయన: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి వైఎస్‌అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధను ఆదరించి జగనన్న ప్రభుత్వాన్ని తిరిగి గెలిపించుకోవాలని వైఎస్సార్‌సీపీ యువ నాయకులు దేవసానిఆదిత్యారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని రెడ్డికొట్టాల గ్రామంలో ప్రచారం చేశారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు రాజశేఖర్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, పి.గురివిరెడ్డి, చెండ్రాయుడు, రమణయ్య, విజయన్న, వెంకట్‌రెడ్డి, రమణారెడ్డి, రామసుబ్బయ్య, ఈశ్వరయ్య, నాగేంద్ర పాల్గొన్నారు.

మరోమారు సీఎం జగన్‌ను ఆశీర్వదించండి



చాపాడు : కేతవరంలో మహిళను ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి



చాపాడు: శ్రీరాములపేటలో ప్రచారం చేస్తున్న ప్రభావతమ్మ



ఖాజీపేట : చెర్లోపల్లెలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్

చాపాడు : గత ఐదేళ్ల కాలంలో సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి మేలు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి కోరారు. మండల పరిధిలోని కేతవరం గ్రామంలో ఆదివారం ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నాయకులు శంకర్‌రెడ్డి, చంద్ర, జయరాజు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ద్వారా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంచి చేశారన్నారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి మరో సారి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఎంపీపీ లక్ష్మమయ్య, మాజీ జెడ్పీటీసీలు బాల నరసింహారెడ్డి, గంగులయ్య, నాయకులు మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, జయరామిరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, మహేష్‌యాదవ్, వెంకటరెడ్డి, జయసుబ్బారెడ్డి, రామాంజనేయరెడ్డి, ప్రకాష్, రామ్మోహన్‌రెడ్డి, ఓబుళరెడ్డి, శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.

పతి కోసం సతి ప్రచారం

ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన సతీమణి శెట్టిపల్లె ప్రభావతమ్మ కోరారు. మండలంలోని శ్రీరాములపేట గ్రామంలో ఆదివారం ప్రచారం చేశారు. ఎమ్మెల్యేగా రఘురామిరెడ్డి, ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. నాయకులు నాగిరెడ్డి, జయభారత్‌రెడ్డి, యారాశి నారాయణరెడ్డి, సంజీవ్‌కుమార్‌రెడ్డి, పెద్ద సుబ్బారెడ్డి, నాగార్జనరెడ్డి, రవికుమార్ పాల్గొన్నారు.

చంద్రబాబు మాటలకు విశ్వసనీయత లేదు

ఖాజీపేట : మాజీ సీఎం చంద్రబాబు ఇచ్చే వాగ్దానాలకు ప్రజల్లో విశ్వసనీయత లేదని ఆయనను ప్రజలు నమ్మరని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి సోదరుడు శెట్టిపల్లి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. ఖాజీపేట మండలంలో రావులపల్లె, ఖాజీపేట పంచాయితీ పరిధిలోని చెర్లోపల్లె ఎమ్మెల్యే కుమారుడు శెట్టిపల్లి అశోక్‌రెడ్డి, టౌన్ పరిధిలో చంద్రశేఖర్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలను వంద శాతం పూర్తి చేసిన సీఎం జగన్‌కే ప్రజల్లో విశ్వసనీయత ఉందని తెలిపారు. అందుకే ప్రజలు తిరిగి ఆయనకు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఏపీఐఐసీ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, ఎంపీపీ అబుబకర్ సిద్ధిక్, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు అచ్చుకట్ల కరీముల్లా, అగ్రహారం సొసైటీ అధ్యక్షుడు రాఘవరెడ్డి, రావులపల్లె సర్పంచ్ శివరామిరెడ్డి, చల్లా నాగేశ్వర్‌రెడ్డి, ఎంపీటీసీ సుబ్బారెడ్డి, కేసీ కెనాల్ ప్రాజక్టు కమిటీ మాజీ అధ్యక్షుడు డీఎల్ శ్రీనివాసులరెడ్డి, కేసీకెనాల్ ప్రాజక్టు కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు రెడ్యం చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

జగనన్నను ఆశీర్వదించండి

సంక్షేమ సారథి సీఎం జగనన్నను ఆశీర్వదించాలని ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్ ఓటర్లను కోరారు. ఖాజీపేట మేజర్ పంచాయితీలో చెర్లోపల్లెలో ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక వైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమాన్ని అందించిన ఘనత సీఎం జగన్‌దేనని అన్నారు. అలాగే నాడు నేడు ద్వారా పాఠశాల రూపురేఖలను మార్చారని కొనియాడారు. ఇంగ్లీష్ మీడియం విద్యను ప్రవేశపెట్టి విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని అన్నారు. సచివాలయాల కన్వీనర్ గోపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నాగేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం

బ్రహ్మంగారిమఠం: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఆదివారం మండలంలోని రేకలకుంట పంచాయతీలో ఎమ్మెల్యే తనయుడు ఎస్.అశోక్‌రెడ్డి, జెడ్పీటీసీ ఎం.రామగోవిదరెడ్డి ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి, నాయకులు రత్నకుమార్‌యాదవ్, రాజానాయుడు ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. పంచాయతీలోని వాంపల్లెచెరువు, టి.రామాపురం, డి.అగ్రహారం, జెడ్ కొత్తపల్లె, రేకలకుంట, బాగాదిపల్లె, చీకటివారిపల్లె, బాలాజీనగర్‌లో ఇంటింటికి వెళ్లి ఫ్యాన్‌కు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. సర్పంచ్ జోత్స్న, ఉపసర్పంచ్ బసిరెడ్డి, రాజోలి జగన్‌నాథ్‌రెడ్డి, నాయకులు సురేష్, చక్రపాణి, వనిపెంట వీరారెడ్డి, పెద్దవీరారెడ్డి, లక్ష్మిరెడ్డి, రామిరెడ్డి, సుబ్బరామిరెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటయ్య పాల్గొన్నారు.